

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి : ఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్



ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి 923 మంది పోలీసులతో బందబస్తు నిర్వహించామని పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో ఉన్న గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛా యుతంగా పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో 81 పోలీస్ స్టేషన్ల, 31 పోలింగ్ లొకేషన్లు, 15 రూట్ మొబైలు, 12 స్ట్రైకింగ్ ఫోర్స్, 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 30 ఫ్లైయింగ్ స్క్వాడ్, 30 యం సి సి బృందాలు, 14 టికెట్స్ ఏర్పాటు చేశామని ఒక అదనపు ఎస్‌పి నాలుగు డిఎస్‌పి లు, 15 మంది సిఐలు, 50 మంది ఎస్సైలు, 85 మంది ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్, 517 మంది కానిస్టేబుళ్లు, 151 మంది హోమ్‌గార్డులను నియమించామని చెప్పారు.

నేడే మండలి పోరు

కడప జిల్లాలో 762 మంది అధికారుల నియామకం
పోలింగ్ శాతం పెంపుదలకు కసరత్తు
2,923 మంది పోలీసులతో బందోబస్తు



పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీల ఎన్నిక నిర్వహణకు సర్వం సిద్ధ మైంది. ఈమేరకు కడప, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా కడప జిల్లాలో 762 మంది అధికారులను ఎన్నికల విధులకు నియమించారు. ఆదివారం ఉదయం నుంచి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించింది. ఈనేపథ్య ంలో సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహణకు సుమారు నాలుగు వేల మందితో పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

ప్రజాశక్తి - కడపప్రతినిధి

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉత్కంఠను కలిగి స్తోంది. గత నెల రోజులుగా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి మద్దతు దారులకు ధీటుగా పిడిఎఫ్, స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం నువ్వానేనా అనే రీతిలో ప్రచారం సాగింది. అధికార వైసిపి క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం కలిగి ఉన్న నేపథ్యంలో తప్పనిసరిగా గెలవాలనే లక్ష్యంతో ఓటింగ్ పోలరై జేషన్ పెంప ుదలకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. దీన్ని ఎదు ర్కొనేందుకు ప్రతిపక్ష టిడిపి, పిడిఎఫ్, ఇతర స్వతంత్ర అభ్యర్థులు సిద్ధం కావడం ఉత్కంఠ కారణ మని తెలుస్తోంది. ఇదిలాఉండగా జిల్లా అధికార యంత్రాంగం పశ్చిమ రాయలసీమ ఎన్నికల నిర్వహణకు కడప జిల్లాలోని 36 మండలాల్లో 98 పట్టభద్ర, 38ఉపాధ్యాయులతోకూడిన 131 పోలిం గ్ కేంద్రాలు, అన్నమయ్య జిల్లాలోని 30 మం డలాల్లో 51 పట్టభద్ర, 30 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను కలిపితే 81 పోలింగ్ కేంద్రా లను ఏర్పా టు చేసింది. ఈమేరకు పకడ్బందీగా బందో బస్తు ఏర్పాట్లు చేసింది. ఈనేప థ్యంలో బరిలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్ కేంద్రా ల్లో ఏజెంట్ల నియా మకంపై దృష్టి సారించారు. పోలింగ్ ఏజెం ట్ల దగ్గర నుంచి ఓటింగ్ పోల రైజేషన్ వరకు వైసిపి, టిడిపి మద్దతుదారుల వ్యూహాలను ఎదుర్కోవడంపై దృష్టి సారించారు. ఈనేపథ్యంలో జిల్లా అధికార యం త్రాంగం ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహణకు కసరత్తు చేసింది. ఈమేరకు ఆదివారం ఉదయం నుంచి పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలి స్తోంది.



ఏర్పాట్లలో నిమగ్నమైన ఎన్నికల సిబ్బంది

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఇందులోభాగంగా కడప జిల్లాలో 762 మందికి రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చింది. వీరిలో 540 మంది ఎన్నికల నిర్వహణకు అవసరమని తెలు స్తోంది. ప్రతి పోలింగ్ కేంద్రానికి పిఓ, ఎపిఓ, ఇద్దరు ఓపిఓలతో కూడిన నలుగురు అధికారుల చొప్పున ర్యాండమైజేషన్ పద్ధతిలో ఎంపిక చేసింది. ఈలెక్కన 499 మంది అధి కారులను నియమించింది. వీరికితోడు 131 మంది సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేసింది. వీరిత ోపాటు 49 పిఓలు, 51 ఎపిఓలు 135 ఓపిఓలను కలిపితే 235 మంది పోలింగ్ సిబ్బందిని సిద్ధం చేసింది. వీరితోపాటు మరో 22 మంది సూక్ష్మ పరిశీలకులను రిజ ర్వ్‌లో ఉంచింది. ఇదేతరహాలో అన్నమయ్య జిల్లాలో పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున 324 మంది పిఓ, ఎపిఓ, ఇద్దరు ఓపిఓ లతో కూడిన సిబ్బందితోపాటు ఐదు శాతం అదనపు రిజర్వ్‌డ్ సిబ్బందిని కేటాయించా రు. ఈనేపథ్యంలో పకడ్బందీ పోలింగ్ నిర్వహణ నిమిత్తం కడప జిల్లాలో రెండు ఎపిఎస్‌పి పోలీస్ బలగాలతో కూడిన రెండు వేల మంది పోలీసు లు, అన్నమయ్య జిల్లాలో ఒక ఎపిఎస్‌పి బలగాలతోపాటు 923 మంది మొత్తం 2923 మంది పోలీసులు పకడ్బందీ బందోబస్తు నిర్వహించనున్నారు.



బ్యాలెట్ బాక్స్‌లను పోలింగ్ కేంద్రానికి తరలిస్తున్న ఎన్నికల సిబ్బంది

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి : జెసి

రాయచోటి : ఈనెల 13న నిర్వహించబోయే పట్ట భద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావ రణంలో నిర్వ హించాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ పిఓలు, ఎపిఓలకు సూచిం చారు. ఆదివారం రాయచోటి డివిజన్‌కు సంబ ంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలి ంగ్ సరళిలో ఎటువంటి సమస్యలు తలెత్త కుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వ హించేందుకు పోలింగ్ సిబ్బంది కృషి చేయా లన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు సంబంధించి మార్క్‌డ్ పెన్, ఓటర్ల జాబితా, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పిఓలు, ఏపీవోలు చెక్ లిస్టు ప్రకారం ఒకటికి రెండు సార్లు సరిచూసుకుని పోలింగ్ సా మగ్రి మొత్తం జాగ్రత్తగా తీసుకొని కేటాయించిన బస్సులలో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లాలన్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగు స్తుందన్నారు. సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్‌తో పాటు తప్పకుండా ఏదో ఒక గుర్తింపు కార్డు ఉండాలన్నారు. ఈ ఎన్నికలను ప్రతి ఒక ్కరు సీరియస్‌గా తీసుకొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతా వరణంలో పోలింగ్ నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.



పోలింగ్ కేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న జెసి తమీమ్ అన్సారీయా

తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు
జిల్లా పంచాయతీ అధికారి మిద్దింటి ధనలక్ష్మి

ప్రజాశక్తి- రాయచోటి





జిల్లాలోని గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య పరిష్కారమే తమ లక్ష్యమని జిల్లా పంచాయతీ అదికారి మిద్దింటి ధనలక్ష్మి పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు తమ పరిధిలోని అన్నిరంగాల్లో, తాగునీటి ఇతర సమస్యలలో ఎలా పరిష్కరించాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆమె వివరించారు.

రాబోవు వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోవు వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. తాగునీటి ట్యాంక్‌లను ప్రతి 15 రోజులకు ఒక్క సారీ శుభ్రంచేసి క్లోరినేషన్ చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశిస్తున్నాం. గ్రామ పంచాయతీ కార్యదర్శులు సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని తాగునీటి పైపులను పరిశీలించి లీకేజీలకు మరమ్మతులు చేపడుతున్నాం. చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

జగనన్న స్వచ్ఛ సంకల్పం వివరాలు తెలపండి?

ప్రతి సచివాలయ పరిధిలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాం. పొడి, తడి చెత్త వేరు చేసే కార్యక్రమంచేపడుతున్నాం. గ్రామ పంచాయితీలో గ్రామ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం కూడా ఇస్తున్నాం. పంచాయతీల్లో చెత్త నుంచి తయారీ కేంద్రం కేంద్రాలను వాడకంలోకి తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. జిల్లావ్యాప్తంగా 501 గ్రామ పంచాయతీలు, 4 లక్షల 19 గృహాలున్నాయి .250 గృహాలకు (1000 మందికి) 1క్లాప్ మిత్రాలను నియమించాం. జిల్లాలో 1555 మంది క్లాప్ మిత్రాలున్నారు. 13510 మంది జనాభా ఉన్నారు.

పన్నుల వసూళ్లలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఆర్థిక సంవత్సరం ముగిస్తున్న తరుణంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 75 శాతం పన్నులు వసూలు చేశాం. మిగిలింది కూడా వంద శాతం పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

ఏకగ్రీవ గ్రామ పంచాయుతీలకు నిధుల పరిస్థితి ఏమిటి?

ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనవి. బి. కొత్తకోట మండలం గొల్లపల్లిలో గ్రామపంచాయతీలో రూ.10 లక్షలు ,పెద్దతిప్పా సముద్రం మండలంలో కట్నాగల్లు గ్రామంలో రూ.10 లక్షలు, మదుమూరు గ్రామంలో 5 లక్షలు , నవాబు కోట గ్రామంలో రూ. 10 లక్షలు, రంగసముద్రం గ్రామంలో రూ.10 లక్షలు, వాల్మీకిపురం మండలంలో నగిరి మడుగు రూ. 5 లక్షలు, మొత్తం రూ. 50 లక్షలు విడుదలైంది. ఎకగ్రీవ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, విధులకు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కోసం ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

పంచాయతీల ఆర్థిక బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అందించే గ్రాంట్లతోపాటు తమ పరిధిలో అందుబాటులో ఉన్న అన్ని ఆదాయ వనరులను గుర్తించాం. వాటిని గ్రామపంచాయతీల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పన్నులు వసూళ్లు, చేపల చెరువుల వేలం, పంచాయతీ దుకాణ సముదాయాల వేలం ద్వారా ఆర్థిక బలోపేతానికి వంద శాతం కృషి చేస్తున్నామన్నారు.

మేటి నాటక కర్త 'కోలాచలం'

-ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

ప్రజాశక్తి కడప అర్బన్

తెలుగు నాటక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మేటి నాటకకర్త కోలాచలం శ్రీనివాసరావు అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం కోలాచలం 170వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నాటక వికాసానికి బళ్ళారి కేంద్రమైందని, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, కోలాచలం శ్రీనివాసరావు నాటక వికాసానికి కారకులని అన్నారు. వీరిద్దరూ సమకాలికులని, ధర్మవరం వారు ఆంధ్రనాటక పితామహుడని కీర్తింపబడగా, కోలాచలం ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడుగా కొనియాడబడ్డారన్నారు. మరాఠీ నాటక ప్రభావంతో నాటక రచనకు పూనుకొన్నారని చెప్పారు. ఆయన 30కి పైగా నాటకాలు రాశారని, అందులో రామరాజు చరిత్ర, ప్రతాపాక్బరీయం వంటి చారిత్రక నాటకాలతోపాటు పాదుకాపట్టాభిషేకం, లంకాదహనం వంటి పౌరాణిక నాటకాలున్నాయని అన్నారు. కోలాచలం నాటకాల్లో ప్రధానపాత్రలను బళ్ళారి రాఘవ పోషించి మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ప్రపంచ నాటకరంగ చరిత్రను మొదటిసారిగా ఆంగ్లభాషలో రచించి, విశ్వవిజ్ఞాన వేదిక ముందు తెలుగువారి ఘనతను చాటిన గొప్ప రచయిత కోలాచలమన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ కోలాచలం వారికి వేదాలు, భగవద్గీత అభిమాన గ్రంథాలని, ఆయన వేదకాలం నాటి సాంఘిక పరిస్థితుల గురించి అనేకవ్యాసాలు రాశారని అన్నారు. గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ కోలాచలంకు కడపతో అనుబంధం ఉందని, 1917లో కడపలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్ సభకు అధ్యక్షత వహించారని తెలిపారు. రచయిత కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ షేక్స్పియర్ ప్రభావం కోలాచలంపై చాలా ఉందని చెప్పారు. పాఠకుడు జి.రంగ మాట్లాడుతూ కోలాచలం తన నాటకాలతో నాటి సాంఘిక దురాచారాలను ఖండిరచారన్నారు. కార్యక్రమంలో వైవీయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి. శివారెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ మౌనిక, పాఠకులు మనీల, సుదర్శన్ రెడ్డి, సురేష్, అనిల్ కుమార్, హరి, ప్రసాద్, రంతూ, గౌరీశంకర్, చంద్రశేఖర రెడ్డి పాల్గొన్నారు.



కోలాచలం చిత్రపటం నివాళులర్పిస్తున్న మల్లికార్జున రెడ్డి

సగీర్‌కు సేవారత్న జాతీయ అవార్డు

రాయచోటి టౌన్ : సేవారత్న నేషనల్ అవార్డు - 2023 సంవత్సరానికి గానూ రాయచోటి పట్టణానికి చెందిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి షేక్. సగీర్ జాతీయ సేవా రత్న అవార్డును అందుకున్నారు. ఆదివారం తిరుపతిలో నిర్వహించిన సౌతిండియా బహుజన రైటర్స్ 6వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సా హిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమనియన్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. సౌతిండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారుగా 600 మంది డెలిగేట్స్ కార్యక్రమానికి హాజర య్యారు. అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని సగీర్ పేర్కొన్నారు.



అవార్డు అందుకుంటున్న సగీర్



అతిథులను సన్మానిస్తున్న మనవతా సభ్యులు

నిస్వార్థంగా సేవలు అందించాలి

ప్రజాశక్తి - రాయచోటి

మానవతా స్వచ్ఛంద సంస్థలో ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా సేవలు అందించాలని మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మానవత కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్‌కు హాజ రయ్యారు. కార్యక్రమానికి ఆయనతోపాటు వెస్ట్ గోదావరి మానవత కేంద్ర కమిటీ సభ్యులు రాంబాబు, నాగేశ్వర, రాయచోటి శాఖ అధ్యక్షులు కనపర్తి శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్‌బాషా, కార్యదర్శి రామానాయుడు, చైర్మన్ అరమాటి శివ గంగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ప్రతిభా జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించి మెమోంటోలు అంద జేశారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లెమండల మానవత అధ్యక్షులు ప్రసాద్‌యాదవ్, నియోజకవర్గ మండలాల అధ్యక్షులతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

ప్రజాశక్తి - రాయచోటి

మండల పరిధిలోని చెన్నముక్కపల్లిలో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, యర్రా వారిపాలెం, కేవీ పల్లి, కదిరి, ఎన్‌పి కుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. అందులో అర్హులైన 17 మంది ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, కంటి వైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



మాట్లాడుతున్న కరాటే మాస్టర్లు

బాలికలకు ఆత్మరక్షణ అవసరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బాలికలకు ఆత్మ రక్షణ అవసరమని కరాటే మాస్టర్ల ద్వారా శిక్షణ ఇప్పించాలని కరాటే గ్రాండ్ మాస్టర్ ఎస్.ఇస్మాయిల్, గ్రాండ్ మాస్టర్ ఎ.ఆర్.సురేష్ తెలిపారు. ఆదివారం మదనపల్లె కరాటే క్లబ్‌లో లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలలోని 6 నుంచి 10 వ తరగతి బాలికలకు ఆత్మరక్షణలో భాగంగా 15 రోజులు ఆత్మ రక్షణ విద్య శిక్షణ ఇప్పించేందుకు నిర్ణయించిందని చెప్పారు. 3 నెలలు శిక్షణ అవ సరమని చెప్పారు. 15రోజులలో విద్యార్థులు ఏమి నేర్చుకోగలరని సందే హాన్ని వ్యక్తపరిచారు. డాక్టర్ ఎ.ఆర్. సురేష్ మాట్లాడుతూ 15రోజులు కరాటే తర్ఫీదు ఇవ్వడానికి ఎటువంటి అనుభవం లేని సంస్థలకు అప్పగించడాన్ని తప్పు బట్టారు. గుర్తింపు పొందిన కరాటే సంస్థల ద్వారా నిరుద్యోగ మాస్టర్లకు ఈ అవ కాశాన్ని కల్పించాలని చెప్పారు. ప్రభుత్వం మరొకసారి పునరాలో చించాలన్నారు. గతంలో మాదిరిగా సర్వ శిక్ష అభియాన్ ద్వారా 14,000 కరాటే మాస్టర్ లకు ప్రభుత్వం నేరుగాఅందించాలని కోరారు. యోధా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ సతీష్ మాట్లాడుతూ ఇది వరకే తాము కరాటే విద్యను విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇప్పించామని చెప్పారు. సమావేశంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఎస్.రమణ, వి.శ్రీనివాసులు, ఎస్. ఖాదర్ బాషా, మురళీ, నరసింహులు, శ్రీనివాసులు, మధుబాబు పాల్గొన్నారు.

టి-20 క్రికెట్ టోర్నీ విజేత అనంతపురం

రన్నర్స్‌గా నిలిచిన హైదరాబాద్ జట్టు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా కడప వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన పి. ధనుంజయ్ రెడ్డి మెమోరియల్ వెటరన్స్ టి-20 క్రికెట్ టోర్నీ విజేతగా అనంతపుం జట్టు నిలిచింది. రన్నర్స్‌గా హైదరాబాదు జట్టు నిలిచింది. ఆదివారం ఉదయం నిర్వహించిన ఫైనల్స్ మ్యాచ్‌లో అనంతపురం, హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. 10 పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టుపై అనంతపురం జట్టు విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆ జట్టులోని ప్రదీప్ అద్భుతంగా బ్యాటింగ్ లో రాణించాడు. 63 బంతులను ఎదుర్కొని 16 బౌండరీలు సహాయంతో సెంచరీ (100 పరుగులు) చేసి నాటౌట్ గా నిలిచారు. మరో బ్యాట్స్‌మెన్ సయ్యద్ షహబుద్దీన్ 62 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. హైదరాబాదు జట్టులోని చంద్రశేఖర్ తోట ఒక వికెట్ తీసుకున్నాడు. అనంతరం 207 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసి ఆల్ అవుట్ అయి ఓటమి చవిచూసింది. ఆ జట్టులోని టి. చంద్రశేఖర్ 74, శ్రీధర్ శర్మ 47 పరుగులు చేశారు. అనంతపూర్ జట్టులోని ఇనాయతుల్లా 2 వికెట్లు తీసుకున్నాడు. విజేతగా నిలిచిన అనంతపూర్ గట్టుకు విన్నర్స్ కప్పును, రనర్స్‌గా నిలిచిన హైదరాబాద్ జట్టుకు కప్పును జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్ రెడ్డి, కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్, ఎసిఎ సౌత్ జోన్ కన్వీనర్ పి. సంజయ్ కుమార్ రెడ్డి అందజేశారు. టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా, బౌలర్లుగా ప్రతిభ కనబరిచిన వారికి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎసిఎస్ అవుట్ జోన్ అకాడమీ పరిపాలన అధికారి ఎ. శ్రీనివాసులు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ముని కుమార్ రెడ్డి, రెహమాన్, విష్ణు మోహన్ రావు, కరుణాకర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అశ్విని కుమార్ రాజు, శివ ప్రసాదు, ఇరుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



టి-20 క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచిన అనంతపురం జట్టు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఒత్తిడికి దూరంగా ఉంటే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కొత్తపేటవీధిలోని స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 7వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువును అందించడంలో, క్రమ శిక్షణలో, ఉత్తమ ఫలితాలను అందించడంలో స్వతంత్ర భారతి స్కూల్ ముందుంటుందన్నారు. దేవుడి కంటే గురువులకే ఉత్తమ స్థానం దక్కుతుందని, వారే అందరికీ మార్గ నిర్దేశకులన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి ఉద్యోగాలు లభించాలంటే తప్పనిసరిగా ఇంగ్లీష్ విద్య అవసరమన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎఎస్ఎన్ కుమార్, స్కూల్ ఇన్‌ఛార్జ్ హసీనా బేగం, హెచ్ఎం జీవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్‌చైర్మన్ ఫయాజుర్ రెహామాన్, జడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మండల బిసి నాయకులు పల్లపు రమేష్, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లాఖాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, వ్యవసాయ జిల్లా సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, కొలిమి ఛాన్ బాష, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, అలీఖాన్, ఖాదర్ వలీ పాల్గొన్నారు. **వాల్మీకిపురం :** వాల్మీకిపురంలో జరిగిన వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. గాంధీ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల శివానందరెడ్డి, నీళ్ల భాస్కర్, కేశవరెడ్డి, అబ్దుల్‌కలీమ్, మధనమోహన్ రెడ్డి, రవి, మహబూబ్ బాషా, సైపుల్లా, రాయుడు, ఇబ్రహిం, సత్య, సాధిక్, షాహెద్, ఇర్ఫాన్, పాల్గొన్నారు. **పీలేరు :** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిత ఆనంద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ సభ్యురాలు నాగరాజమ్మ, జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ సభ్యులు షాకీర్ బాష, హుమయూన్, హబీబ్ పాల్గొన్నారు.


పండ్లు పంపిణీ కార్యక్రమంలో వైసిపి నాయకులు

పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కోడిగాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న యేసు కరుణాలయం అనాథ ఆశ్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. మానసిక విభిన్నప్రతిభావంతులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజుల శంకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రుడు, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చెన్నకేశవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


హోటల్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

బకెట్ బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

జిల్లా కోర్టు ఎదురుగా గౌస్ కమ్యూనికేషన్ అధినేతలు చాంద్ బాష, గౌస్ బాషా, కమల్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కడప బకెట్ బిర్యానీ రెస్టారెంట్‌ను డిప్యూటీ సిఎం అంజాద్ బాష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచికరమైన వంటలతో ప్రజలకు బిర్యాని సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి చెప్పారు. యజమానులు మాట్లాడుతూ ఫుడ్ రంగంలో ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన వంటకాలతో అన్ని రకాల చికెన్, మటన్ బిర్యానిలు అందించాలని బకెట్ బిర్యానీ సెంటర్ అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. డోర్ డెలివరి సౌకర్యం కలదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైసిపి నాయకులు కమ్యూనికేషన్స్ సిబ్బంది, మిత్రులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే విజయం సొంతం

ప్రజాశక్తి - పోరుమామిళ్ళ

విద్యార్థులు ఇష్టపడి చదివితే అన్ని పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకుంటారని బి. కోడూరు మండలంలోని సగిలేరు అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ నిరంజన్ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కన్నవారి దీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు తమ పిలల్ని దీవిస్తే మంచిదని కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులకు దీవెనలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరాములు, సుబ్బయ్య ,విజయభాస్కర్, బొల్లు రామ్మోహన్, శ్రీదేవి, కృష్ణ నాయక్, బాలుడు, తిరుపాలు, అనిల్, సుంకన్న, శీను, చిన్నయ్య, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణ శివారులో ఉన్న శిల్పారామంలో ఆదివారం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాజా కళా నిలయం చిన్నారులచే శ్రీ రాజా డ్యాన్స్ మాస్టర్ అధ్వ ర్యంలో జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు చేశారు. మొదటగా సినీ గేయ పా టల నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. చిన్నారులు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హ స్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, పరిపాలనా అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం


పీలేరు : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి-కలకడ

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహశీల్దారు రాము తెలిపారు. మండల కేంద్రమైన కలకడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు)లో సోమవారం ఉదయం నుంచి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల జరిగే సమయంలో పోలింగ్ స్టేషన్ వద్ద144 సెక్షన్ విధించినట్లు తెలియజేశారు. **గాలివీడు :** సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు గాలివీడు బాలుర ఉన్నత పాఠశాలలో టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలకు ఒక్కోక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండు బూత్‌లలో 18 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీకి 69 ఓట్లు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి 1125 ఓట్లు ఉన్నాయని తెలిపారు. **పీలేరు :** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి సోమవారం జరగనున్న ఎన్నికలకు రంగం సిద్ధమైందని తహశీల్దార్ జి.రవి తెలిపారు. పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐదు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కెవి.పల్లి, కలకడ, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండల కేంద్రాల్లో ఒక్కొక్క పోలింగ్ బూత్ వంతున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పీలేరులో ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థికి ఓట్లు వేసే ఉపాధ్యాయుల కోసం ఒక బూత్, పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థులకు ఓట్లు వేయాలని వచ్చే ఓటర్లకు సౌకర్యంగా మరో నాలుగు బూత్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 522 మంది పురుష ఓటర్లు, 236 మంది మహిళా ఓటర్లు, మొత్తంగా 758 మంది ఉపాధ్యాయ ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. అలాగే 9,398 మంది పట్టభద్రులు కూడా ఉన్నారని, వీరిలో 6,381 మంది పురుష, 3,016 మంది మహిళా, ఒక్క ట్రాన్స్ జెండర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, భయాలకు లొంగకుండా తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా డిఆర్ఓ రాజశేఖర్ వ్యవహరించనున్నారు. **తంబళ్లపల్లి :** ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తాహశీల్దార్ కళావతి, ఎంపిడిఒ ఆనంద్ కుమార్ తెలిపారు. ఎంఆర్‌సి కార్యాలయంలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 809 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు, 13 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బందోబస్తు విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

మదనపల్లె అర్బన్ : శాసనమండలి ఎన్నికల బందోబస్తు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని మదనపల్లె టూ టౌన్ సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్‌పి కేశప్ప పర్యవేక్షణలోపటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. స్టాటిక్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండి క్యు మెయింటెనెన్స్ చేయాలని ప్రతి ఒక్క వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించాలని అన్నారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించరాదని పోలింగ్ కేంద్ర సమీపంలోనికి ఎలాంటి ప్రయివేట్ వాహనాలను అనుమతించరాదని తెలిపారు. స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ పార్టీలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసు సిబ్బంది తప్పకుండా రాత్రిపూట పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని ఎన్నికల బందోబస్తు విధులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణాపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.


మదనపల్లి : ఎన్నికల బందోబస్తుపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న సిఐ

తగ్గిన నూగు పంట సాగు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో రబీలో నూగు పంట సాగు తగ్గినట్లు తెలుస్తోంది. కెసి కెనాల్‌కు నీరు విడుదల ఈ నెల చివరి వరకు అని ప్రకటించినా, పొలాలు తడిగా ఉండి దుక్కులు రాలేదు. ఫిబ్రవరి నుంచి రైతులు పంటను సాగు చేశారు. ప్రస్తుతం పంట నెల దశలో ఉంది. మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి, సోమాపురం, విశ్వనాధపురం, బద్రిపల్లి, చియ్యపాడు, సీతారామపురం, అల్లాడుపల్లె, వెంగన్నగారిపల్లె, చెండ్లూరు, రేపల్లె గ్రామాల పరిధిలో 300 ఎకరాల్లో రైతులు నూగును సాగు చేశారు. ఏప్రిల్‌లో ఎక్కువ భాగం నూర్పిడికి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కెసి కెనాల్‌కు మార్చి చివరి వరకు మాత్రం నీరు వస్తే నూగు పంటకు ఒక తడి నీరు అవసరం ఉంటుదని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వేడి తీవ్రతకు పంటకు నీరు ఎక్కువగా అవసరమని రైతులు తెలిపారు. నూగు పంట సాగుకు ఎకరాకు రూ.10వేలలోపు మాత్రమే ఖర్చు అవుతాయని, నాలుగు నుంచి ఐదు బస్తాల వరకు దిగుబడి వస్తే వేసవిలో ఖర్చులు మిగులుతాయని రైతులు వివరించారు. కుందూ పరిధిలో నీరు అందుబాటులో ఉండడంతో ఎలాంటి ఇబ్బంది లేదని రైతులు అంటున్నారు. కెసి కెనాల్ పరిధిలో రైతులు మాత్రం ఏప్రిల్ నెలలో ఒక తడి నీరు విడుదల చేయాలని కోరుతున్నారు.


సోమాపురం వద్ద సాగులో ఉన్న నూగు పంట

పంటల విస్తీర్ణం తగ్గడం.. ప్రమాదకరం

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో వ్యవసాయం గిట్టుబాటు కాక పంటల సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గడం చాల ప్రమాదకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటల సాగు విస్తీర్ణం తగ్గడం ఆహార సంక్షోభానికి దారి తీస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 2022-23 రబీ సీజన్‌లో రాష్ట్రంలో 57.30 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సి ఉండగా, 46.42 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగైనట్లు తెలిపారు. 10.78 లక్షల ఎకరాల్లో (19శాతం) సాగు విస్తీర్ణ తగ్గిందని తెలిపారు. వరి 17 శాతం, చిరు ధ్యానాలు 7 శాతం, పప్పు దినుసులు 25 శాతం, నూనె గింజల విస్తీర్ణం 14 శాతం తగ్గిందని వివ రించారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాష్ట్రం లో ఆహార సంక్షోభం తలెత్తుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం ప్రధాన


ఎన్.తులసిరెడ్డి

మైన రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి రం గాలను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం చా రిత్రక తప్పిదమని విమర్శించారు. ఈ రెండు రం గాలకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించడమే కాకుండా, కేటాయించిన మొత్తాన్ని కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు 15 శాతం నిధులు కేటా యించి ఖర్చు చేశారన్నారు. టిడిపి హయాంలో 9 శాతానికి తగ్గగా.. వైసిపి హయాంలో 5 శాతా నికి వచ్చిందని, అందులో 2.5 శాతం మాత్రమే ఖర్చు చేశారన్నారు. 2019-20లో వ్యవసాయ రంగానికి రూ.18,328 కోట్లు కేటాయించి, రూ.7020 కోట్లు (38 శాతం) ఖర్చు పెట్టారని విమర్శించారు. ఒక వైపు పెట్టుబడి ఖర్చులు విప రీతంగా పెరిగి పోవడం. మరోవైపు గిట్టుబాటు ధరలు లేక పోవడంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు చెప్పారు. 2023-24 బడ్జెట్‌లో వ్యవసాయ, సాగునీటి రంగానికి పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటా యింపులు చేయాలన్నారు. ఆ మొ త్తాన్ని ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పం డించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిం చాలన్నారు. అవసరమైతే ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయా లన్నారు. ట్రాక్టర్లు వాడే రైతులకు డీజిల్ మీద వ్యాట్ తగ్గించడంతోపాటు అదనపు వ్యాట్, రోడ్డు సెస్సు ఉప సం హరించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రం గానికి అను సంధానం చేయాలని తులసిరెడ్డి కోరారు.

దెబ్బతిన్న సోమాపురం ఎస్‌సి కాలనీ దారి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సోమాపురం నుంచి ఎస్‌సి కాలనీకి వెళ్లే రహదారి దెబ్బతింది. తారురోడ్డు పూర్తిగా దెబ్బతిని, కంకర రాళ్లు బయటపడ్డాయి. రహదారి వెంబడి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఏడాది క్రితం మొర్రాయిపల్లె, ఆనందాశ్రమం రోడ్డు నూతనంగా నిర్మించే సమయంలో ట్రాక్టర్లు, లారీలు ఈ మార్గాన ఎక్కువగా రాకపోకలను సాగించాయి. ఈ తాకిడికి రోడ్డు బాగా దెబ్బతింది. కొన్ని ప్రదేశాల్లో భారీ వాహనాల తాకిడికి కంకర రాళ్లు బయటపడి గుంతలు ఏర్పడ్డాయి. ఎస్‌సి కాలనీ వాసులు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతం వివి కోటాలు మీద మైదుకూరుకు వెళ్ళవలసి వస్తోందని తెలిపారు. సోమాపురం మీదుగా రోడ్డును ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని, సచివాలయానికి, రేషన్ బియ్యానికి ఎస్‌సి కాలనీ వాసులు ఈ మార్గంలో రావాల్సి ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డును బాగు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు


రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న వికాస్ హరికృష్ణ, అమీర్ బాబు

ప్రజాశక్తి - కడప

వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్పడుతున్న అక్రమాలను అరాచకాలను అరికట్టాలని రిటర్నింగ్ ఆఫీసర్‌కు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి ఆదివారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి తన అధికార బలంతో ఈ ఎన్నికల్లో అక్రమాల ద్వారా తమ అభ్యర్థులను గెలిపించడం కోసం సచివాలయ ఉద్యోగులు, వాలంటరీల ద్వారా విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తోందని ఆరోపించారు. ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎన్నికలను వైసిపి అరాచకవాదులు ధనబలం ప్రలోభాలతో ఓటర్లను మభ్య పెడుతు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే అరికట్టాల్సిన అధికారులు చేతులెత్తేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజున పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేపించాలని కుట్రకు వైసీపీ అరాచకవాదులు పథకం వేశారని, రిటర్నింగ్ అధికారి, పోలీసు వ్యవస్థ రేపు ఎన్నికల్లో ఎలాంటి భౌతిక హింస, దొంగ ఓట్లు వేయకుండా అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో లాయర్ శివశంకర్ రెడ్డి, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ సుబ్బయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

నారా లోకేష్ సవాల్‌కు సిద్ధం : ఎంపీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించి సిద్ధంగా ఉన్నామని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లిలోని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించి తంబళ్లపల్లికి వస్తే అడ్రస్ లేకుండా పోయాడని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఎప్పుడు జరగని విధంగా వైసిపి పాలనలో ఎన్నో ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఒకవైపు కోవిడ్ వచ్చిన లాక్ డౌన్ జరిగినా అభివృద్ధి పనులు ఆటంకాలు జరిగిన తిరిగి ప్రభుత్వం జిఒలు ఇస్తూ అభివృద్ధి పనులు సజావుగా సాగుతున్నాయని అన్నారు. టిడిపి పాలనలో జరగ నటువంటి అభివృద్ధి ఈ నాలుగేళ్ల వైసిపి పాలనలో జరిగిందన్నారు. ఇకనైనా తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరులో జరిగిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి నవాజ్ భాష, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపీపీ నారాయణరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

జోనల్ ఇన్‌ఛార్జిగా సురేష్‌నాయక్

ప్రజాశక్తి-కలకడ

వైసిపి ఎస్‌టి జోనల్ ఇన్‌ఛార్జిగా సురేష్ నాయక్‌ను నియమించారు. మండలంలోని దిగువ తాండ పంచాయతీ, దిగువ తండాకు చెందిన సురేష్‌నాయక్ నాలుగు జిల్లాల చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం, జిల్లాల ఎస్‌టి సెల్ జోనల్ రీజినల్ కో-ఆర్డినేట్‌గా పార్టీ అధిష్టానం నియమించింది. నాపై నమ్మకంతో పార్టీ పదవికి ఇచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎపిఎండిసి స్టేట్ డైరెక్టర్ హరీష్‌రెడ్డిలకు రుణపడి ఉంటానని తెలిపారు. కష్టపడి పనిచేసి 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు.


బహుమతులు అందజేస్తున్న సుబ్రహ్మణ్యం రాజు

హిందీ ప్రతిభా పరీక్ష విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రేమ్ చంద్ హిందీ భవన్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెల 26వ తేదీ నిర్వహించిన ఉమ్మడి కడప జిల్లాస్థాయి ప్రతిభ పరీక్షలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతులను స్థానిక మండల వనరుల కేంద్రం నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యం రాజు అందజేశారు. ప్రథమ బహుమతి దొరసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.శ్రీదేవి, ద్వితీయ బహుమతి ఎ.ఆసిఫ్, తృతీయ బహుమతి ఊటుకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లవి లు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రేమ్ చంద్ హిందీ భవన్ సొసైటీ వ్యవస్థాపకులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ఎస్‌టియు సీనియర్ నాయకులు ఆదిశేషరెడ్డి, హరినాథ్, స్వామినాథన్, హిందీ ఉపాధ్యాయులు నాగభూషణం, చాంద్ బాషా, ప్రసన్న, గంగాదేవిలు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

చాపాడు : మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో 30ఏళ్ల తర్వాత స్థానికులు ఐక్యంగా ఆదివారం గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత గంగమ్మకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపిపి టి.లక్షుమయ్య, వైసిపి నాయకులు ఎస్ఆర్ బాల నరసింహారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వేమారెడ్డి, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సివి సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో జరిగింది. మండల కేంద్రమైన కలకడ రాజీవ్‌నగర్‌కు చెందిన అబ్దుల్లా కుమారుడు ఖాదరవల్లి రాయచోటి నుంచి కలకడకు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా, చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద రాయచోటి వైపు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఖాదరవల్లికి బలమైన రక్త గాయాలు కావడంతో కలకడ 108 సిబ్బంది ఇఎంటి వెంకట్రామిరెడ్డి, పైలెట్ రమణయ్య లు వెళ్లి గాయాలతో ఉన్న ఖాదరవల్లికి ప్రథమ చికిత్స నిర్వహించి, రాయచోటి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. అనంతరం అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించినట్లు సమాచారం.


గాయపడిన ఖాదరవల్లి

అగ్ని ప్రమాదంలో కారు దగ్ధం

ప్రజాశక్తి - మైలవరం

అగ్ని ప్రమాదంలో కారు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని బొగ్గులపల్లి గ్రామంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఆంజనేయరెడ్డి ఆదివారం బొగ్గులపల్లిలో జరిగే జాతరకు వచ్చారు. గ్రామంలోకి ఎక్కువ వాహనాల రావడంతో లోపలికి అను మతించలేదు. ఈ పరిస్థితుల్లో కారును గ్రామం బయట కొండ పక్కన ఉంచి, బంధువుల ఇంటికి వెళ్లారు. ఎవరో ఆకతాయిలు ఎండు గడ్డి మీద బీడీ పడేయండంతో అక్కడ మంటలు లేచి పక్కనే ఉన్న కారుకు అంటుకున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది.


కాలిపోతున్న కారు



తెలుగువారి పుణ్యఫలం మొల్ల


కడప అర్బన్ : తెలుగువారి పుణ్యఫలం మొల్లమాంబ అని సాహితీవేత్త డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి అన్నారు. మొల్ల సాహితీ జయంతి మహోత్సవాలలో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సాహితీ సదస్సు నిర్వహించారు. తొలుత మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ మొల్లమాంబ బ్రహ్మచారిణిగా భక్తి సాధనలో తరించారని చెప్పారు. సభాధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ మొల్ల సమకాలీన మూరు?ల వ్యతిరేకతలను అధిగమించిన వీర వనిత అని కొనియాడారు. అగ్ని ప్రవేశం ద్వారా సీతను ఎంతో మనోనిబ్బరం గల వనితగా చిత్రీకరించిందన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, నారాయణరెడ్డి, ప్రభాకరరావు, పెండ్లిమర్రి మల్లయ్య, బాలయెల్లారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

నేడే మండలి పోరు

జిల్లాలో 762 మంది అధికారుల నియామకం

పోలింగ్ శాతం పెంపుదలకు కసరత్తు

2,923 మంది పోలీసులతో బందోబస్తు



పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీల ఎన్నిక నిర్వహణకు సర్వం సిద్ధ మైంది. ఈమేరకు కడప, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా కడప జిల్లాలో 762 మంది అధికారులను ఎన్నికల విధులకు నియమించారు. ఆదివారం ఉదయం నుంచి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించింది. ఈనేపథ్య ంలో సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహణకు సుమారు నాలుగు వేల మందితో పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది.



కడప : బ్యాలెట్ బాక్స్‌లను పోలింగ్ కేంద్రానికి తరలిస్తున్న ఎన్నికల సిబ్బంది

ప్రజాశక్తి - కడపప్రతినిధి

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉత్కంఠను కలిగి స్తోంది. గత నెల రోజులుగా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి మద్దతు దారులకు ధీటుగా పిడిఎఫ్, స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం నువ్వానేనా అనే రీతిలో ప్రచారం సాగింది. అధికార వైసిపి క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం కలిగి ఉన్న నేపథ్యంలో తప్పనిసరిగా గెలవాలనే లక్ష్యంతో ఓటింగ్ పోలరై జేషన్ పెంపుదలకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. దీన్ని ఎదు ర్కొనేందుకు ప్రతిపక్ష టిడిపి, పిడిఎఫ్, ఇతర స్వతంత్ర అభ్యర్థులు సిద్ధం కావడం ఉత్కంఠ కారణ మని తెలుస్తోంది. ఇదిలాఉండగా జిల్లా అధికార యంత్రాంగం పశ్చిమ రాయలసీమ ఎన్నికల నిర్వహణకు కడప జిల్లాలోని 36 మండలాల్లో 98 పట్టభద్ర, 38ఉపాధ్యాయులతోకూడిన 131 పోలిం గ్ కేంద్రాలు, అన్నమయ్య జిల్లాలోని 30 మం డలాల్లో 51 పట్టభద్ర, 30 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను కలిపితే 81 పోలింగ్ కేంద్రా లను ఏర్పా టు చేసింది. ఈమేరకు పకడ్బందీగా బందో బస్తు ఏర్పాట్లు చేసింది. ఈనేప థ్యంలో బరిలో నిలిచిన అభ్యర్థు లు పోలింగ్ కేంద్రా ల్లో ఏజెంట్ల నియా మకంపై దృష్టి సారించారు. పోలింగ్ ఏజెం ట్ల దగ్గర నుంచి ఓటింగ్ పోలరైజేషన్ వరకు వైసిపి, టిడిపి మద్దతుదారుల వ్యూహాలను ఎదుర్కోవడంపై దృష్టి సారించారు. ఈనేపథ్యంలో జిల్లా అధికార యం త్రాంగం ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహణకు కసరత్తు చేసింది. ఈమేరకు ఆదివారం ఉదయం నుంచి పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలి స్తోంది.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఇందులోభాగంగా కడప జిల్లాలో 762 మందికి రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చింది. వీరిలో 540 మంది ఎన్నికల నిర్వహణకు అవసరమని తెలు స్తోంది. ప్రతి పోలింగ్ కేంద్రానికి పిఒ, ఎపిఒ, ఇద్దరు ఓపిఒలతో కూడిన నలుగురు అధికారుల చొప్పున ర్యాండమైజేషన్ పద్ధతిలో ఎంపిక చేసింది. ఈలెక్కన 499 మంది అధి కారులను నియమించింది. వీరికితోడు 131 మంది సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేసింది. వీరితోపాటు 49 పిఒలు, 51 ఎపిఒలు 135 ఓపిఒలను కలిపితే 235 మంది పోలింగ్ సిబ్బందిని సిద్ధం చేసింది. వీరితోపాటు మరో 22 మంది సూక్ష్మ పరిశీలకులను రిజ ర్వ్‌లో ఉంచింది. ఇదేతరహాలో అన్నమయ్య జిల్లాలో పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున 324 మంది పిఒ, ఎపిఒ, ఇద్దరు ఓపిఒ లతో కూడిన సిబ్బందితోపాటు ఐదు శాతం అదనపు రిజర్వ్‌డ్ సిబ్బందిని కేటాయించా రు. ఈనేపథ్యంలో పకడ్బందీ పోలింగ్ నిర్వహణ నిమిత్తం కడప జిల్లాలో రెండు ఎపిఎస్‌పి పోలీస్ బలగాలతో కూడిన రెండు వేల మంది పోలీసు లు, అన్నమయ్య జిల్లాలో ఒక ఎపిఎస్‌పి బలగాలతోపాటు 923 మంది మొత్తం 2923 మంది పోలీసులు పకడ్బందీ బందోబస్తు నిర్వహించనున్నారు.



రాయచోటి : ఏర్పాట్లలో నిమగ్నమైన ఎన్నికల సిబ్బంది

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్



జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్‌పి అన్బురాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 13న జిల్లాలోని 36 మండలాలలో ఎన్నికలు కొనసాగుతాయని పేర్కొన్నారు. 93 గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ పోలింగ్ కేంద్రాలు, 38 టీచర్స్ ఎం.ఎల్.సి ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ముగ్గురు అడిషనల్ ఎస్‌పిలు, 8 మంది డిఎస్‌పి లు, 27 మంది ఇన్‌స్పెక్టర్లు, 73 మంది ఎస్‌ఐలు, 1200 మందికి పైగా పోలీస్ సిబ్బంది బందోబస్తు కు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 21 స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ 21, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 36, పికెట్లు 22, వీడియో సర్వేలెన్స్ 36, బ్యాలట్ ఎస్కార్ట్ కు 21 మొబైల్ పార్టీలు, ఒక ఫ్లటూన్ ఎపిఎస్‌పి బలగాలను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లను నియమించామని తెలిపారు. జిల్లాలో 16 చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని, ఆర్ఒ ఉత్తర్వులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పోలింగ్ నిర్వహించే అధికారులతో సహా ఎవరూ పోలింగ్ కేంద్రాలలోనికి నీరు, ఇతర ద్రవ పదార్థాలను తీసుకువెళ్లరాదని పేర్కొన్నారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్, ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతించలేదని తెలిపారు. ఎలక్షన్ నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటున్నందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100మీ దూరం వరకు ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదని పేర్కొన్నారు. ఎవరైనా పోలింగ్ బూత్‌లోపల ఫొటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమాలకు విరుద్ధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు మూసివేయాలని పేర్కొన్నారు.

మేటి నాటక కర్త 'కోలాచలం'

-ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

ప్రజాశక్తి కడప అర్బన్



కోలాచలం చిత్రపటం నివాళులర్పిస్తున్న మల్లికార్జున రెడ్డి

తెలుగు నాటక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మేటి నాటకకర్త కోలాచలం శ్రీనివాసరావు అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం కోలాచలం 170వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నాటక వికాసానికి బళ్ళారి కేంద్రమైందని, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, కోలాచలం శ్రీనివాసరావు నాటక వికాసానికి కారకులని అన్నారు. వీరిద్దరూ సమకాలికులని, ధర్మవరం వారు ఆంధ్రనాటక పితామహుడని కీర్తింపబడగా, కోలాచలం ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడుగా కొనియాడబడ్డారన్నారు. మరాఠీ నాటక ప్రభావంతో నాటక రచనకు పూనుకొన్నారని చెప్పారు. ఆయన 30కి పైగా నాటకాలు రాశారని, అందులో రామరాజు చరిత్ర, ప్రతాపాక్బరీయం వంటి చారిత్రక నాటకాలతోపాటు పాదుకాపట్టాభిషేకం, లంకాదహనం వంటి పౌరాణిక నాటకాలున్నాయని అన్నారు. కోలాచలం నాటకాల్లో ప్రధానపాత్రలను బళ్ళారి రాఘవ పోషించి మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ప్రపంచ నాటకరంగ చరిత్రను మొదటిసారిగా ఆంగ్లభాషలో రచించి, విశ్వవిజ్ఞాన వేదిక ముందు తెలుగువారి ఘనతను చాటిన గొప్ప రచయిత కోలాచలమన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ కోలాచలం వారికి వేదాలు, భగవద్గీత అభిమాన గ్రంథాలని, ఆయన వేదకాలం నాటి సాంఘిక పరిస్థితుల గురించి అనేకవ్యాసాలు రాశారని అన్నారు. గ్రంథపాలకులు ఎస్.రమేష్‌రావు మాట్లాడుతూ కోలాచలంకు కడపతో అనుబంధం ఉందని, 1917లో కడపలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్ సభకు అధ్యక్షత వహించారని తెలిపారు. రచయిత కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ షేక్స్పియర్ ప్రభావం కోలాచలంపై చాలా ఉందని చెప్పారు. పాఠకుడు జి.రంగ మాట్లాడుతూ కోలాచలం తన నాటకాలతో నాటి సాంఘిక దురాచారాలను ఖండిరచారన్నారు. కార్యక్రమంలో వైవీయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి. శివారెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ మౌనిక, పాఠకులు మనీల, సుదర్శన్ రెడ్డి, సురేష్, అనిల్ కుమార్, హరి, ప్రసాద్, రంతూ, గౌరీశంకర్, చంద్రశేఖర రెడ్డి పాల్గొన్నారు.

వైవీయూలో పర్యాటక విభాగం అవసరం



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ శాఖాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య

ప్రజాశక్తి కడప అర్బన్

రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తున్న యోగి వేమన విశ్వవిద్యాలయంలో పర్యాటక విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ శాఖాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య సూచించారు. ఆదివారం గ్రాండ్ ఇన్ హోటల్ సమావేశ మందిరంలో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బ్రహ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగానికి అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడికి ముందుకు రావడం, అటు ప్రధాని మోదీ మిషన్ మోడ్ పద్ధతిలో రాష్ట్రంలో 14 రకాల పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధికి సూచనలు చేయడం రాష్ట్రంలో పర్యాటక రంగానికి మంచి భవిష్యత్తు ఉందని రుజువు చేస్తున్నాయన్నారు. మోదీ సూచించిన 14 రకాల పర్యాటక ప్రాంతాలలో ఏడు రకాలు కేవలం మన జిల్లాలోనే ఉన్నాయని చెప్పారు. వీటిలో సగం ప్రాంతాలను అభివృద్ధి చేసుకోగలిగితే మన జిల్లా దేశంలోనే గొప్ప పర్యాటక హబ్ గా పేరుగాంచుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎన్నో రకాల పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వీటి అభివృద్ధిపై జాతీయ స్థాయిలో రెండు రోజుల సదస్సు జరగాల్సిన అవసరం ఉందన్నారు. సభాధ్యక్షులు, రాయలసీమ టూరిజం సంస్థ చీఫ్ ప్యాట్రన్ లయన్ మానస చిన్నపరెడ్డి మాట్లాడుతూ పర్యాటక రంగానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పర్యాటకరంగానికి పర్యాయ పదమైన వైఎస్‌ఆర్ జిల్లాకు ఈ పరంగా ఉజ్వల భవిష్యత్తు ఉందనిపిస్తోందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ డి. వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అత్తిరాల, పొలతల, భానుకోట, కన్యతీర్థం క్షేత్రాలు ఎకో టూరిజంలో అభివృద్ధి కావాల్సి ఉందని, నిత్యపూజకోన తదితర ప్రాంతాలు ట్రెక్కింగ్కు అనువుగా ఉన్నాయన్నారు. జిల్లా కళాశాలలతోపాటు వైవీయూలో టూరిజం, హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల అవసరాన్ని గుర్తించాలన్నారు. సీనియర్ టూరిజం ఫోటో గ్రాఫర్ యల్లేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రాంతంలోని అద్భుతమైన సహజ సౌందర్యం ఎందరో విదేశీ ఫోటోగ్రాఫర్లు స్వర్గధామంలా భావిస్తున్నారన్నారు. రాయలసీమ టూరిజం సంస్థ పర్యవేక్షణలో సాగిన ఈ చర్చలో న్యాయవాది భారవి, ఓం శాంతి పవన్ కుమార్, శ్రీనివాసులు, మునికుమార్, మధు ప్రసంగించారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు

ప్రజాశక్తి - కడప

వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్పడుతున్న అక్రమాలను అరాచకాలను అరికట్టాలని రిటర్నింగ్ ఆఫీసర్‌కు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి ఆదివారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి తన అధికార బలంతో ఈ ఎన్నికల్లో అక్రమాల ద్వారా తమ అభ్యర్థులను గెలిపించడం కోసం సచివాలయ ఉద్యోగులు, వాలంటరీల ద్వారా విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తోందని ఆరోపించారు. ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎన్నికలను వైసిపి అరాచకవాదులు ధనబలం ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెడుతు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే అరికట్టాల్సిన అధికారులు చేతులెత్తేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజున పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేపించాలని కుట్రకు వైసీపీ అరాచకవాదులు పథకం వేశారని, రిటర్నింగ్ అధికారి, పోలీసు వ్యవస్థ రేపు ఎన్నికల్లో ఎలాంటి భౌతిక హింస, దొంగ ఓట్లు వేయకుండా అరికట్టాలని కోరారు. ఓటర్ల సైతం విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమంలో లాయర్ శివశంకర్ రెడ్డి, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ సుబ్బయ్య పాల్గొన్నారు.



రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న వికాస్ హరికృష్ణ, అమీర్ బాబు

టి-20 క్రికెట్ టోర్నీ విజేత అనంతపురం

రన్నర్స్‌గా నిలిచిన హైదరాబాద్ జట్టు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా కడప వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన పి. ధనుంజయ్ రెడ్డి మెమోరియల్ వెటరన్స్ టి-20 క్రికెట్ టోర్నీ విజేతగా అనంతపుం జట్టు నిలిచింది. రన్నర్స్‌గా హైదరాబాదు జట్టు నిలిచింది. ఆదివారం ఉదయం నిర్వహించిన ఫైనల్స్ మ్యాచ్‌లో అనంతపురం, హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. 10 పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టుపై అనంతపురం జట్టు విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆ జట్టులోని ప్రదీప్ అద్భుతంగా బ్యాటింగ్ లో రాణించాడు. 63 బంతులను ఎదుర్కొని 16 బౌండరీలు సహాయంతో సెంచరీ (100 పరుగులు) చేసి నాటౌట్ గా నిలిచారు. మరో బ్యాట్స్‌మెన్ సయ్యద్ షహబుద్దీన్ 62 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. హైదరాబాదు జట్టులోని చంద్రశేఖర్ తోట ఒక వికెట్ తీసుకున్నాడు. అనంతరం 207 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసి ఆల్ అవుట్ అయి ఓటమి చవిచూసింది. ఆ జట్టులోని టి. చంద్రశేఖర్ 74, శ్రీధర్ శర్మ 47 పరుగులు చేశారు. అనంతపూర్ జట్టులోని ఇనాయతుల్లా 2 వికెట్లు తీసుకున్నాడు.



టి-20 క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచిన అనంతపురం జట్టు

విజేతగా నిలిచిన అనంతపూర్ గట్టుకు విన్నర్స్ కప్పును, రనర్స్‌గా నిలిచిన హైదరాబాద్ జట్టుకు కప్పును జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్ రెడ్డి, కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్, ఎసిఎ సౌత్ జోన్ కన్వీనర్ పి. సంజయ్ కుమార్ రెడ్డి అందజేశారు. టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా, బౌలర్లుగా ప్రతిభ కనబరిచిన వారికి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎసిఎస్ అవుట్ జోన్ అకాడమీ పరిపాలన అధికారి ఏ. శ్రీనివాసులు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ముని కుమార్ రెడ్డి, రెహమాన్, విష్ణు మోహన్ రావు, కరుణాకర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అశ్విని కుమార్ రాజు, శివ ప్రసాదు, ఇరుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

దంత సమస్యలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని మానసా ఇన్ బ్యాంకెట్ హాల్‌లో డెంటల్ డే వారోత్సవాలను పురస్కరించుకుని, (సిడిఇ) దంతాల అవగాహన సదస్సును డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్. నజుముద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. బెంగళూరు నుంచి వచ్చిన దంత వైద్యులు డాక్టర్ నవీన్ పిళ్ళై, డాక్టర్ సమర్ శెట్టి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మానవుని శరీరంలో దంతాలు చాలా ముఖ్యమైనవని, చిన్ననాటి నుంచే దంతాలను పరిశుభ్రత చేసి, కాపాడుకోవాలని చెప్పారు. బెంగళూరు నారాయణ హెల్త్ సిటీ తరపున దంతాల గురించి అవగాహన సదస్సుకు విచ్చేసిన వారికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ నజీముద్దీన్ అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిని సీనియర్ దంత వైద్యులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం బెంగళూరు నుంచి వచ్చిన వైద్యులను కూడా సన్మానించారు. సదస్సులో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సంధ్య సూర్య ప్రకాష్, డాక్టర్ మాహీర్, డాక్టర్ లక్ష్మి, దంత వైద్యులు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షులు నజీముద్దీన్‌ను సన్మానిస్తున్న దంత వైద్యులు

అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయండి

ప్రజాశక్తి - వేంపల్లె

సామాజిక తనిఖీలో భాగంగా రైతు భరోసా కేంద్రాల్లో ఇ క్రాప్ జాబితాను ప్రదర్శించారని, అందులో ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత సిబ్బందికి రైతులు ఫిర్యాదు చేయవచ్చని మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. 2022-23 సీజన్‌కు సంబంధించి ఇ క్రాప్ ముసాయిదా జాబితాను ఈనెల 13నుంచి 17వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం పెట్టనున్నట్లు తెలిపారు. అయా గ్రామాల్లో గ్రామ సభలు కూడా ఏర్పాటు చేసి ఇ క్రాప్ చేసిన రైతుల పేర్లను చదువుతామన్నారు. ఇ క్రాప్ రబీ 2022-23 సీజన్ కోసం ఆఖరి అవకాశమన్నారు. తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని తెలిపారు. పంటలు సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సగీర్‌కు సేవారత్న జాతీయ అవార్డు

రాయచోటి టౌన్ : సేవారత్న నేషనల్ అవార్డు - 2023 సంవత్సరానికి గానూ రాయచోటి పట్టణానికి చెందిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి షేక్. సగీర్ జాతీయ సేవారత్న అవార్డును అందుకున్నారు. ఆదివారం తిరుపతిలో నిర్వహించిన సౌతిండియా బహుజన రైటర్స్ 6వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమనియన్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. సౌతిండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారుగా 600 మంది డెలిగేట్స్ కార్యక్రమానికి హాజరయ్యారు. అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని సగీర్ పేర్కొన్నారు.

అన్నిరంగాల్లో రాణిస్తున్న బధిరులు



మహిళలను సన్మానిస్తున్న డాక్టర్ రంగనాథరెడ్డి, మానస చిన్నపరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

బధిరులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆల్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు ధరణి కుమారి అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ డెఫ్ ఉమెన్ ప్రపంచ మహిళా దినోత్సవం మానస ఇన్ హోటల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఆదాయపన్ను జాయింట్ డైరెక్టర్ ఫజులుల్లా, సంఘమిత్ర సిరాజుద్దీన్, లయన్స్ క్లబ్ గవర్నర్ చిన్నపరెడ్డి, ఎన్టీవీ నెల్లూరు డైరెక్టర్ నిజాముద్దీన్, లయన్స్ క్లబ్ ఆఫ్ అన్నమయ్య కడప అధ్యక్షులు డాక్టర్ రంగనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధరణి కుమారి మాట్లాడుతూ బధిరులు ఎందులోనూ తీసిపోరని తెలిపారు. అన్ని రంగాలలో ముందుకెళ్తున్నారని చెప్పారు. సవాళ్లను ఎంతో ధైర్యంగా ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బధిర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం హర్షనీయమని చెప్పారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ ఇంత మంది మహిళలకు ఎటువంటి సాయం చేయడానికి తాను ముందు ఒటామని తెలిపారు. లయన్స్ క్లబ్ గవర్నర్ చేతుల మీదుగా మహిళలుకు ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ డెఫ్ ఉమెన్ శ్రీలక్ష్మి, అరుణ, యశోద, రంగనాథ్ రెడ్డి, రాజు, కిషోర్, సిరాజ్ బాషా, బాలాజీ రెడ్డి, శరత్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



గంగమ్మకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ఘనంగా తిప్పిరెడ్డిపల్లెలో గంగమ్మ జాతర

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో 30ఏళ్ల తర్వాత స్థానికులు ఐక్యంగా ఆదివారం గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత గంగమ్మకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మమయ్య, వైసిపి నాయకులు ఎస్ఆర్ బాల నరసింహారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వేమారెడ్డి, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, రామచంద్రయ్య, వెంకట సుబ్బయ్య, మహేశ్వర్‌రెడ్డి, సివి సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవలు అందించాలి

ప్రజాశక్తి - రాయచోటి

మానవతా స్వచ్ఛంద సంస్థలో ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా సేవలు అందించాలని మానవత వ్యవస్థాపకలు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మానవత కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్‌కు హాజ రయ్యారు. కార్యక్రమానికి ఆయనతోపాటు వెస్ట్ గోదావరి మానవత కేంద్ర కమిటీ సభ్యులు రాంబాబు, నాగేశ్వర, రాయచోటి శాఖ అధ్యక్షులు కనపర్తి శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్‌బాషా, కార్యదర్శి రామానాయుడు, చైర్మన్ అరమాటి శివ గంగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ప్రతిభా జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించి మెమోంటోలు అంద జేశారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లెమండల మానవత అధ్యక్షులు ప్రసాద్‌యాదవ్, నియోజకవర్గ మండలాల అధ్యక్షులతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జనం కోసం.. జనం గుండెల్లోంచి వైసిపి పుట్టిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. దివంగత నాయకుడు వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. దళారీ వ్యవస్థ, అవినీతిలేని పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆర్థిక అసమానతలులేని సమాజం కోసం పాటు పడదామని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మండల బిసి నాయకులు పల్లపు రమేష్, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లాఖాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, వ్యవసాయ జిల్లా సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, కొలిమి ఛాన్ బాష, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, అలీఖాన్, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

వాల్మీకిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం వాల్మీకిపురంలో జరిగిన వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. స్థానిక గాంధీ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల శివానందరెడ్డి, నీళ్ల భాస్కర్, కేశవరెడ్డి, అబ్దుల్‌కలీమ్, మధనమోహన్ రెడ్డి, రవి, మహబూబ్ బాషా, సైపుల్లా, రాయుడు, ఇబ్రహిం, సత్య, సాధిక్, షాహెద్, ఇర్ఫాన్, పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే విజయం సొంతం

ప్రజాశక్తి - పోరుమామిళ్ళ

విద్యార్థులు ఇష్టపడి చదివితే అన్ని పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకుంటారని బి. కోడూరు మండలంలోని సగిలేరు అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ నిరంజన్ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కన్నవారి దీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు తమ పిలల్ని దీవిస్తే మంచిదని కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులకు దీవెనలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరాములు, సుబ్బయ్య ,విజయభాస్కర్, బొల్లు రామ్మోహన్, శ్రీదేవి, కృష్ణ నాయక్, బాలుడు, తిరుపాలు, అనిల్, సుంకన్న, శీను, చిన్నయ్య, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు



హోటల్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

బకెట్ బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

జిల్లా కోర్టు ఎదురుగా గౌస్ కమ్యూనికేషన్ అధినేతలు చాంద్ బాష, గౌస్ బాషా, కమల్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కడప బకెట్ బిర్యానీ రెస్టారెంట్‌ను డిప్యూటీ సిఎం అంజాద్ బాష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచికరమైన వంటలతో ప్రజలకు బిర్యాని సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి చెప్పారు. యజమానులు మాట్లాడుతూ ఫుడ్ రంగంలో ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన వంటకాలతో అన్ని రకాల చికెన్, మటన్ బిర్యానిలు అందించాలని బకెట్ బిర్యానీ సెంటర్ అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. డోర్ డెలివరి సౌకర్యం కలదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైసిపి నాయకులు కమ్యూనికేషన్స్ సిబ్బంది, మిత్రులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో కారు దగ్ధం

ప్రజాశక్తి - మైలవరం

అగ్ని ప్రమాదంలో కారు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని బొగ్గులపల్లి గ్రామంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఆంజనేయరెడ్డి ఆదివారం బొగ్గులపల్లిలో జరిగే జాతరకు వచ్చారు. గ్రామంలోకి ఎక్కువ వాహనాల రావడంతో లోపలికి అనుమతించలేదు. ఈ పరిస్థితుల్లో కారును గ్రామం బయట కొండ పక్కన ఉంచి, బంధువుల ఇంటికి వెళ్లారు. ఎవరో ఆకతాయిలు ఎండు గడ్డి మీద బీడీ పడేయండంతో అక్కడ మంటలు లేచి పక్కనే ఉన్న కారుకు అంటుకున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది.



కాలిపోతున్న కారు

తగ్గిన నూగు పంట సాగు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో రబీలో నూగు పంట సాగు తగ్గినట్లు తెలుస్తోంది. కెసి కెనాల్‌కు నీరు విడుదల ఈ నెల చివరి వరకు అని ప్రకటించినా, పొలాలు తడిగా ఉండి దుక్కులు రాలేదు. ఫిబ్రవరి నుంచి రైతులు పంటను సాగు చేశారు. ప్రస్తుతం పంట నెల దశలో ఉంది. మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి, సోమాపురం, విశ్వనాధపురం, బద్రిపల్లి, చియ్యపాడు, సీతారామపురం, అల్లాడుపల్లె, వెంగన్నగారిపల్లె, చెండ్లూరు, రేపల్లె గ్రామాల పరిధిలో 300 ఎకరాల్లో రైతులు నూగును సాగు చేశారు. ఏప్రిల్‌లో ఎక్కువ భాగం నూర్పిడికి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కెసి కెనాల్‌కు మార్చి చివరి వరకు మాత్రం నీరు వస్తే నూగు పంటకు ఒక తడి నీరు అవసరం ఉంటుదని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వేడి తీవ్రతకు పంటకు నీరు ఎక్కువగా అవసరమని రైతులు తెలిపారు. నూగు పంట సాగుకు ఎకరాకు రూ.10వేలలోపు మాత్రమే ఖర్చు అవుతాయని, నాలుగు నుంచి ఐదు బస్తాల వరకు దిగుబడి వస్తే వేసవిలో ఖర్చులు మిగులుతాయని రైతులు వివరించారు. కుందూ పరిధిలో నీరు అందుబాటులో ఉండడంతో



సోమాపురం వద్ద సాగులో ఉన్న నూగు పంట

ఎలాంటి ఇబ్బంది లేదని రైతులు అంటున్నారు. కెసి కెనాల్ పరిధిలో రైతులు మాత్రం ఏప్రిల్ నెలలో ఒక తడి నీరు విడుదల చేయాలని కోరుతున్నారు.

పంటల విస్తీర్ణం తగ్గడం.. ప్రమాదకరం

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో వ్యవసాయం గిట్టుబాటు కాక పంటల సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గడం చాల ప్రమాదకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటల సాగు విస్తీర్ణం తగ్గడం ఆహార సంక్షోభానికి దారి తీస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 2022-23 రబీ సీజన్‌లో రాష్ట్రంలో 57.30 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సి ఉండగా, 46.42 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగైనట్లు తెలిపారు. 10.78 లక్షల ఎకరాల్లో (19శాతం) సాగు విస్తీర్ణ తగ్గిందని తెలిపారు. వరి 17 శాతం, చిరు ధ్యానాలు 7 శాతం, పప్పు దినుసులు 25 శాతం, నూనె గింజల విస్తీర్ణం 14 శాతం తగ్గిందని వివ రించారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో ఆహార సంక్షోభం తలెత్తుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం ప్రధాన



మైన రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి రంగాలను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం చారిత్రక తప్పిదమని విమర్శించారు. ఈ రెండు రంగాలకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించడమే కాకుండా, కేటాయించిన మొత్తాన్ని కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు 15 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేశారన్నారు. టిడిపి హయాంలో 9 శాతానికి తగ్గగా.. వైసిపి హయాంలో 5 శాతానికి వచ్చిందని, అందులో 2.5 శాతం మాత్రమే ఖర్చు చేశారన్నారు. 2019-20లో వ్యవసాయ రంగానికి రూ.18,328 కోట్లు కేటాయించి, రూ.7020 కోట్లు (38 శాతం) ఖర్చు పెట్టారని విమర్శించారు. ఒక వైపు పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడం. మరోవైపు గిట్టుబాటు ధరలు లేక పోవడంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు చెప్పారు. 2023-24 బడ్జెట్‌లో వ్యవసాయ, సాగునీటి రంగానికి పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. ఆ మొత్తాన్ని ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అవసరమైతే ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయా లన్నారు. ట్రాక్టర్లు వాడే రైతులకు డీజిల్ మీద వ్యాట్ తగ్గించడంతోపాటు అదనపు వ్యాట్, రోడ్డు సెస్సు ఉప సంహరించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని తులసిరెడ్డి కోరారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన బ్యాలెట్ సామగ్రి



సామగ్రిని పరిశీలిస్తున్న సెక్టోరల్ అధికారి రవిచంద్రారెడ్డి



బూత్ 21ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ తిరుపతయ్య

ప్రజాశక్తి - వేంపల్లె

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ సామగ్రి చేరింది. సోమవారం రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు ఆదివారం పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ పత్రాలు, బాక్స్‌లు వచ్చి చేరాయి. ఈ సందర్భంగా ఎన్నికల సెక్టోలర్ అధికారి రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్‌లు ఉన్నట్లు చెప్పారు. వాటిలో ఒకటి ఉపాధ్యాయు ఎమ్మెల్సీకి, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీకి కేటాయించినట్లు తెలిపారు. దాదాపు 20 మంది సిబ్బంది ఆయా బూత్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముగ్గురు పిఒలు, మూగ్గురు ఎపిఒలు, అయిదుగురు ఒపిలు, ముగ్గురు మైక్రో అబ్జర్వర్లున్నట్లు వివరించారు. రెండు పెద్ద బ్యాలెట్ బాక్స్‌లు, ఒకటి చిన్న బ్యాలెట్ బాక్స్ పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సామగ్రి పూర్తిగా ఆయా కేంద్రాలకు తరలించామన్నారు. పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. అనంతరం పోలింగ్ సామగ్రిని సెక్టోలర్ అధికారి రవిచంద్రారెడ్డి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పులివెందుల రూరల్ : సోమవారం జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికారులు సర్వం సిద్ధం చేశారు. పులివెందుల మండలానికి సంబంధించి ఆరు పోలింగ్ కేంద్రాలను పట్టభద్రులకు ఏర్పాటు చేశారు. ఇందులో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఒక పోలింగ్ కేంద్రాన్ని కేటాయించారు. పట్టపద్రులు 4,463 మంది ఓటర్లు కాగా, 561 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఇందులో మొత్తం ఏడు పోలింగ్ కేంద్రాల్లో పాత సత్రం పాఠశాలలో ఉపాధ్యాయులకు ఒకటి, పట్టభద్రులకు రెండు, ప్రభుత్వ బాలికల కాలేజీలో రెండు, అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండుగా ఏర్పాటు చేశారు. రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి పట్టభద్రులు 12,401 మంది కాగా, ఉపాధ్యాయులు 993 మంది ఓటర్లున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఆర్‌డిఒ పరిశీలన

జమ్మలమడుగు రూరల్

సోమవారం జరుగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను ఆర్‌డిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ తిరుపతయ్య ఆదివారం పరిశీలించారు. ఆ మేరకు అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఓట్లు మొత్తం జమ్మలమడుగు నియోజక వర్గంలో 925కాగా.. అందులో ఎర్రగుంట్లలో 215, జమ్మలమడుగులో 476, పెద్దముడియంలో 23, మైలవరంలో 82, ముద్దనూరులో 86, కొండాపురంలో 43 ఉన్నాయి. పట్టభద్రుల ఓటర్లు నియోజకవర్గంలో మొత్తం 9,852 కాగా.. అందులో ఎర్రగుంట్లలో 2,145, జమ్మలమడుగులో 3,309, పెద్దముడియంలో 655, మైలవరంలో 1,145, ముద్దనూరులో 1,133, కొండాపురంలో 1,465 ఉన్నాయి. ఆదివారం స్థానిక పతంగి రామన్న రావు ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ బూత్‌లను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బందోబస్తు విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

మదనపల్లె అర్బన్ : శాసనమండలి ఎన్నికల బందోబస్తు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని మదనపల్లి టూ టౌన్ సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్‌పి కేశప్ప పర్యవేక్షణలోపటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. స్టాటిక్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండి క్యు మెయింటెనెన్స్ చేయాలని ప్రతి ఒక్క వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించాలని అన్నారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించరాదని పోలింగ్ కేంద్ర సమీపంలోనికి ఎలాంటి ప్రయివేట్ వాహనాలను అనుమతించరాదని తెలిపారు. స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ పార్టీలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసు సిబ్బంది తప్పకుండా రాత్రిపూట పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని ఎన్నికల బందోబస్తు విధులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణాపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

గాలివీడు : సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు గాలివీడు బాలుర ఉన్నత పాఠశాలలో టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలకు ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండు బూత్‌లలో 18 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీకి 69 ఓట్లు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి 1125 ఓట్లు ఉన్నాయని తెలిపారు.

లింగాల : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధి.కారులు సర్వం సిద్ధం చేశారు. సోమ వారం జరగనున్న ఎన్నికల్లో 830 పట్టభద్రులు, 32 మంది ఉపా ధ్యాయ ఓటర్లు తమ ఓటును విని యోగిం చుకోనున్నారు. మం డల కేంద్రమైన లిం గాల జడ్‌పి ఉన్నత పాఠశాలలో రెండు బూత్‌లను ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. బూత్‌లను ఎస్ఐ రిషికేశ్‌రెడ్డి, తహశీల్దార్ శేషారెడ్డి పరిశీలించారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండకూడదని తహశీల్దార్ సూచించారు.



లింగాల జడ్‌పి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

దెబ్బతిన్న సోమాపురం ఎస్‌సి కాలనీ దారి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సోమాపురం నుంచి ఎస్‌సి కాలనీకి వెళ్లే రహదారి దెబ్బతింది. తారురోడ్డు పూర్తిగా దెబ్బతిని, కంకర రాళ్లు బయటపడ్డాయి. రహదారి వెంబడి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఏడాది క్రితం మొర్రాయిపల్లె, ఆనందాశ్రమం రోడ్డు నూతనంగా నిర్మించే సమయంలో ట్రాక్టర్లు, లారీలు ఈ మార్గాన ఎక్కువగా రాకపోకలను సాగించాయి. ఈ తాకిడీకి రోడ్డు బాగా దెబ్బతింది. కొన్ని ప్రదేశాల్లో భారీ వాహనాల తాకిడికి కంకర రాళ్లు బయటపడి గుంతలు ఏర్పడ్డాయి. ఎస్‌సి కాలనీ వాసులు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతం వివి కోటాలు మీద మైదుకూరుకు వెళ్ళవలసి వస్తోందని తెలిపారు. సోమాపురం మీదుగా రోడ్డును ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని, సచివాలయానికి, రేషన్ బియ్యానికి ఎస్‌సి కాలనీ వాసులు ఈ మార్గంలో రావాల్సి ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డును బాగు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.





పండ్లు పంపిణీ కార్యక్రమంలో వైసిపి నాయకులు

పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కోడిగాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న యేసు కరుణాలయం అనాథ ఆశ్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. మానసిక విభిన్నప్రతిభావంతులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజుల శంకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రుడు, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చెన్నకేశవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణ శివారులో ఉన్న శిల్పారామంలో ఆదివారం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాజా కళా నిలయం చిన్నారులచే శ్రీ రాజా డ్యాన్స్ మాస్టర్ అధ్వ ర్యంలో జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు చేశారు. మొదటగా సినీ గేయ పాటల నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, పరిపాలనా అధికారి సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

నారా లోకేష్ సవాల్‌కు సిద్ధం : ఎంపీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించి సిద్ధంగా ఉన్నామని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లిలోని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించి తంబళ్లపల్లికి వస్తే అడ్రస్ లేకుండా పోయాడని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఎప్పుడు జరగని విధంగా వైసిపి పాలనలో ఎన్నో ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఒకవైపు కోవిడ్ వచ్చిన లాక్ డౌన్ జరిగినా అభివృద్ధి పనులు ఆటంకాలు జరిగిన తిరిగి ప్రభుత్వం జిఒలు ఇస్తూ అభివృద్ధి పనులు సజావుగా సాగుతున్నాయని అన్నారు. టిడిపి పాలనలో జరగ నటువంటి అభివృద్ధి ఈ నాలుగేళ్ల వైసిపి పాలనలో జరిగిందన్నారు. ఇకనైనా తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరులో జరిగిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి నవాజ్ భాష, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపీపీ నారాయణరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

వైసిపి జోనల్ ఇన్‌ఛార్జి నియామకం

ప్రజాశక్తి- కలకడ

వైసిసి ఎస్‌టి జోనల్ ఇన్‌ఛార్జిగా సురేష్ నాయక్‌ను నియమించారు. మండలంలోని దిగువ తాండ పంచాయతీ, దిగువ తండాకు చెందిన సురేష్‌నాయక్ నాలుగు జిల్లాల చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం, జిల్లాల ఎస్‌టి సెల్ జోనల్ రీజినల్ కో-ఆర్డినేట్ గా పార్టీ అధిష్టానం నియమించింది. నాపై నమ్మకంతో పార్టీ పదవికి ఇచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎపిఎండిసి స్టేట్ డైరెక్టర్ హరీష్‌రెడ్డిలకు రుణపడి ఉంటానని తెలిపారు. కష్టపడి పనిచేసి 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు.

ఒత్తిడికి దూరంగా ఉంటే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - వాల్మీకిపురం

విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కొత్తపేటవీధిలోని స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 7వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువును అందించడంలో, క్రమ శిక్షణలో, ఉత్తమ ఫలితాలను అందించడంలో స్వతంత్ర భారతి స్కూల్ ముందుంటుందన్నారు. దేవుడి కంటే గురువులకే ఉత్తమ స్థానం దక్కుతుందని, వారే అందరికీ మార్గ నిర్దేశకులన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి ఉద్యోగాలు లభించాలంటే తప్పనిసరిగా ఇంగ్లీష్ విద్య అవసరమన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎఎస్ఎన్ కుమార్, స్కూల్ ఇన్‌ఛార్జ్ హాసీనా బేగం, హెచ్ఎం జీవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - కలకడ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో జరిగింది. మండల కేంద్రమైన కలకడ రాజీవ్‌నగర్‌కు చెందిన అబ్దుల్లా కుమారుడు ఖాదరవల్లి రాయచోటి నుంచి కలకడకు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా, చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద రాయచోటి వైపు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఖాదరవల్లికి బలమైన రక్త గాయాలు కావడంతో కలకడ 108 సిబ్బంది ఇఎంటి వెంకట్రామిరెడ్డి, పైలెట్ రమణయ్యలు వెళ్లి గాయాలతో ఉన్న ఖాదరవల్లికి ప్రథమ చికిత్స నిర్వహించి, రాయచోటి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. అనంతరం అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించినట్లు సమాచారం.



గాయపడిన ఖాదరవల్లి